

నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

రెవెన్యూ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య సంయుక్తంగా వివిధ రెవెన్యూ అంశాలపై జిల్లాలోని తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాలైన కోర్టు కేసులకు సంబంధించి సరైన రీతిలో డిస్పోజలను దాఖలు చేయాలన్నారు. కోర్టు కేసులు డిస్పోజల్‌కు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా సేవకులుగా ఉన్న మనం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిటీ సర్టిఫికెట్ల జారీకి త్వరితగతిన విచారణ పూర్తి చేసే సర్టిఫికెట్లు జారీ వేగవంతం చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, కలెక్టరేట్ సెక్షన్స్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.



పాలకోడేరు మండలం మోగల్లులో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు



అల్లూరి వేషధారణలో విద్యార్థులు

పీడిత ప్రజల పక్షపాతి అల్లూరి

చించినాడ బ్రిడ్జి, నరసాపురం ఆక్వా యూనివర్సిటీలకు అల్లూరి పేరు పెట్టాలి

మన్య విప్లవ పోరాట స్ఫూర్తితో సామ్రాజ్యవాద పార్టీలపై పోరు

అల్లూరి శత వర్ధంతి సభలో వక్తల పిలుపు



భీమవరంలో అల్లూరి స్మృతివనం వద్ద సభలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు, చలసాని శ్రీనివాస్, మంతెన సీతారాం, బలరాం

ప్రజాశక్తి - భీమవరం టౌన్, నరసాపురం

పీడిత ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని, ఆయన పోరాట స్ఫూర్తిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని ప్రజాశక్తి మాజీ సంపాదకులు, రైతుసంఘం రాష్ట్ర నేత వి.శ్రీనివాసరావు అన్నారు. భీమవరం పట్టణంలోని జువ్వలపాలెం రోడ్డులో ఉన్న అల్లూరి స్మృతి వనం వద్ద అల్లూరి 127వ జయంతి సందర్భంగా గురువారం అల్లూరి శత వర్ధంతి సభ నిర్వహించారు. సభకు అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ సేవావిజ్ఞాన కేంద్రం ఛైర్మన్ బి.బలరాం అధ్యక్షత వహించారు. తణుకు, ఆచంట, నరసాపురం, యలమంచిలి, తాడేపల్లిగూడెం, పెనుమంట్ర, పెనుగొండ, అత్తిలి, పోడూరు ప్రాంతాల నుంచి అల్లూరి అభిమానులు ఆయన స్వగ్రామమైన మోగల్లు చేరుకుని అక్కడి నుండి కుముదవల్లి మీదుగా పెద్దసంఖ్యలో మోటార్ సైకిల్ ర్యాలీగా భీమవరంలోని స్మృతి వనానికి చేరుకున్నారు. స్మృతి వనం చేరుకున్న నాయకులు అల్లూరి కాంస్య విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ 27 ఏళ్ల వయస్సులోనే బ్రిటీష్ ప్రభుత్వాన్ని అల్లూరి గడగడలాడించారన్నారు. పార్లమెంట్‌లో అల్లూరి విగ్రహం పెట్టడానికి ఈ ప్రాంతానికి చెందిన నరసాపురం ఎంపీ, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మతోపాటు ఈ ప్రాంత ఎంపీలంతా కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో అల్లూరి జ్ఞాపకాలను అభివృద్ధి చేసేందుకు అల్లూరి విజ్ఞాన యాత్ర ప్రారంభించాలన్నారు. దేశంలో లౌకికవాదాన్ని కాపాడుకునేందుకు అల్లూరి స్ఫూర్తిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అల్లూరి తిరిగిన గ్రామాలైన మన్యం ప్రాంతంలో ఇప్పటికీ రోడ్లు, తాగునీరు, వంతెనలు లేవని విమర్శించారు. అల్లూరి ఆశయం స్వేచ్ఛా, స్వాతంత్రం ప్రతిఒక్కరికీ కావాలని, ఆయన ఆశయాన్ని కాపాడుకోవడానికి మనందరం ఆయన స్ఫూర్తిగా పోరాడాలని అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లూరి స్ఫూర్తితో యువత సంఘటిత పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో పవన్, చంద్రబాబు, జగన్, రేవంత్‌రెడ్డి తాకట్టు పెట్టారని విమర్శించారు. విశాఖ ఎక్స్‌ప్రెస్‌కు అల్లూరి ఎక్స్‌ప్రెస్‌గా పేరు పెట్టాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. ఈ తీర్మానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిస్తామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విశాఖ స్టీల్‌ప్లాంట్ సాధన కోసం వేలాది మంది ప్రాణత్యాగం చేశారని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ సాధించిన విశాఖ ఉక్కును ప్రయివేట్‌పరం చేయడానికి వీలులేదని అన్నారు. యల్లాప్రగడ సుబ్బారావు వంటి వారు భీమవరానికి చెందిన వారని గుర్తు చేశారు. అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ఛైర్మన్ బి.బలరాం మాట్లాడుతూ అల్లూరి సొంత గ్రామం మోగల్లుతోపాటు ఆయన సంచరించిన దేవీపట్నం, అడ్డతీగల, చింతపల్లి మన్యం, రంపచోడవరం ప్రాంతాలను స్మారక చిహ్నాలుగా గుర్తించి అభివృద్ధి చేసి ప్రజలు సందర్శించేలా చూడాలన్నారు. ఉభయగోదావరి జిల్లాలను కలిపే చించినాడ బ్రిడ్జికి అల్లూరి పేరు పెట్టాలన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటి ఆక్వా యూనివర్సిటీకి అల్లూరి పేరు పెట్టాలని, అలాగే భీమవరం ఓవర్ బ్రిడ్జికి కూడా అల్లూరి పేరు పెట్టాలని కోరారు. భీమవరం పట్టణంలో పాత బస్టాండ్ వద్ద గతంలో ఉన్న అల్లూరి సాంస్కృతిక కేంద్రాన్ని కూల్చివేసి పునర్నిర్మించకుడా చెత్తకేంద్రంగా మార్చాలని,



తాడేపల్లిగూడెం నుంచి మోటారు సైకిల్ ర్యాలీగా..

ఇది చాలా బాధాకర విషయమని అన్నారు. అదే స్థానంలో ఐదంతస్తుల భవనాన్ని నిర్మించి అల్లూరి సాంస్కతిక కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. ఉద్దరాజు రామం ట్రస్ట్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ తాను మన్యం ప్రాంతంలో పని చేస్తున్నానని, అక్కడ ఆదివాసీలను చూస్తే ప్రతిఒక్కరూ అల్లూరి సీతారామరాజులా కన్పిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో జన్మించి భాషకు సంబంధం లేని ప్రాంతంలో అల్లూరి ఆదివాసీల మనస్సు గెలిచి, వాళ్లను చైతన్యపరిచి బ్రిటీష్ వారిపై యుద్ధం చేశారన్నారు. తన కోసం కాకుండా జనహితం కోసం బతికే నాయకుల జీవిత చరిత్ర పాఠ్య పుస్తకాల్లో చేర్చాలన్నారు. రచయిత, సాహితీవేత్త కూనపరాజు కుమార్ మాట్లాడుతూ తాను సీతారామరాజు సంచరించిన మన్యంలో పర్యటించానని, దీంతో 40 ఏళ్ల క్రితం ఆయనపై పుస్తకం రాశానని తెలిపారు. సామ్రాజ్యవాదులు ఎప్పుడూ ఉంటారని, వాళ్లెప్పుడూ కొత్త ఆలోచనలతో దోచుకోవడానికి చూస్తుంటారని, అల్లూరి స్ఫూర్తితో వారి కుయుక్తులను తిప్పికొట్టాలన్నారు. సీతారామరాజు దాడి చేసిన పోలీస్ స్టేషన్ల స్థానంలో కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారని, అయితే పాత పోలీస్ స్టేషన్లను సీతారామరాజు గుర్తుగా స్మారక చిహ్నాలుగా అభివృద్ధి చేయాలని అన్నారు.

ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి.మంగరాజు రచించిన మన్య విప్లవం అనే పుస్తకాన్ని అల్లూరి శత వర్ధంతి సభలో వక్తలు ఆవిష్కరించారు. రచయిత, సాహితీవేత్త కూనపరాజు కుమార్ రచించిన ఆ అగ్ని పేరే అల్లూరి సీతారామరాజు అనే పుస్తకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ పుస్తకాలను చదివి ఆయన చరిత్రను తెలుసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు.

అలరించిన ప్రజానాట్యమండలి పాటలు

అల్లూరి శత వర్ధంతి సభలో ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన అల్లూరి ప్రత్యేక గీతాలు అందర్నీ అలరించాయి ఆలోచింపజేశాయి. పలు పాఠశాలల నుండి విద్యార్థులు అల్లూరి వేషధారణతో విచ్చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, రిటైర్డ్ జడ్జి మైలా రామ్మూర్తివర్మ, ఎఫ్.విల్సన్‌రాజు, కలిదిండి గోపాలకృష్ణంరాజు, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్‌రాజు, చెరుకూరి ఝాన్సీలక్ష్మి, ఎబిఎస్‌వికె కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్, చెరుకువాడ సుబ్రహ్మణ్యరాజు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు పాతపాటి మురళీకృష్ణంరాజు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేత గాతర జేమ్స్, నాయకులు చింతకాయల బాబూరావు, కవురు పెద్దిరాజు, కర్రి నాగేశ్వరరావు, ముచ్చర్ల త్రిమూర్తులు, మామిడిశెట్టి రామాంజనేయులు, క్రాంతి, బి.వాసుదేవరావు, పలువురు నేతలు పాల్గొన్నారు.



పుస్తకాలను ఆవిష్కరించిన ప్రముఖులు

అల్లూరికి ఘన నివాళి

పురిటిగడ్డ మోగల్లు నుంచి భీమవరం వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

తరలొచ్చిన అగ్రనేతలు, ప్రజలు

ప్రజాశక్తి - పాలకోడేరు

అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా విప్లవ వీరుడికి ఘన నివాళులర్పించారు. బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన అల్లూరి పురిటిగడ్డ మోగల్లులో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ప్రజాశక్తి మాజీ సంపాదకులు, రైతుసంఘం రాష్ట్ర నాయకులు వి.శ్రీనివాసరావు, ప్రత్యేక హోదా సాధన సమితి, మేధావుల ఫోరం అధ్యక్షులు చలసాని శ్రీనివాస్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, అల్లూరి శతవర్ధంతి సభ నిర్వహణా కమిటీ ఛైర్మన్ బి.బలరాం, ఇతర నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీతారామరాజు స్వాతంత్ర సంగ్రామంలో అందించిన సేవలను స్మరించుకున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన అల్లూరి స్మారక మందిరాన్ని శ్రీనివాసరావుతోపాటు, ఇతర నేతలు సందర్శించారు. అనంతరం మోగల్లు నుంచి ప్రారంభమైన భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నేతలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అక్కడ నుంచి పాలకోడేరు, కుముదవల్లి మీదుగా భీమవరం అల్లూరి స్మృతి వనం వరకు ర్యాలీ సాగింది.



నరసాపురంలో..

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యాన చేపట్టిన విద్యాసంస్థల విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బి.గణేష్ మాట్లాడుతూ పట్టణంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైందన్నారు. నీట్‌ను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు. బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామని ప్రకటించకపోవడం దారుణమన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు పరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేత ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బి.చిరంజీవి, ఎం.యశ్వంత్, ఎన్.ప్రతాప్, బి.వంశీ, బి.రవికిరణ్ పాల్గొన్నారు.



భీమవరంలో..

తాడేపల్లిగూడెం: పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పట్టణంలో విజయవంతమైంది. పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రూపా శంకర్ మాట్లాడగా జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.శ్రీనివాసరాజు, నేతలు జి.రాజేష్, ఎన్.బబ్లు, బి.లక్ష్మణ్, బన్నీ, ఎఐఎస్ఎఫ్ నాయకులు రాజేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు పి.నాగేంద్రబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్ర: నీట్ ప్రశ్నాపత్రం లీకేజీని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన చేపట్టిన బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి టి.ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కె.ఈశ్వర్, పి.సాయి, ఆర్.చింటు, రాకేష్, బన్ను, వెంకట రవి తదితరులు పాల్గొన్నారు.

ఉండి: అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాలు సాగించాలని ఆ సంఘం మండల కార్యదర్శి గానాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా సాగిందన్నారు.

నరసాపురం: విద్యాసంస్థల బంద్ పట్టణంలో విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ పట్టణాధ్యక్షులు డి.అనిల్‌బాబు అన్నారు. పట్టణంలో దాదాపుగా పాఠశాలలన్నీ ముందే మూతపడ్డాయి. మూడు బృందాలుగా తిరిగిన నేతలు తెరిచిన పాఠశాలలను మూయించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.జాన్ పాల్గొన్నారు.

పాలకొల్లు: పట్టణంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. పోడూరు, పాలకొల్లు, యలమంచిలి, పాలకొల్లు రూరల్ ప్రాంతాల్లో విద్యాసంస్థలన్నీ మూతపడ్డాయి. ఎస్ఎఫ్ఐ పట్టణ కన్వీనర్ శేఖర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుందర్, సహాయ కార్యదర్శి పులపర్తి కుమార్ మాట్లాడారు. నేతలు యలమల సంతోష్, యామిని తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల నిర్వహణ మెరుగ్గా ఉండాలి

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల నిర్వహణ మెరుగ్గా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్‌లో ఆమె జిల్లా ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ శాఖాధికారులతో సమావేశమై జిల్లాలోని వసతి గహాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శాఖలవారీగా ఎన్ని సంక్షేమ వసతి గహాలు ఉన్నాయి, ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, వసతిగృహాల స్థితిగతులు తదితర అంశాలపై ఆరా తీశారు. సంక్షేమ వసతి గృహాలు మెరుగైన రీతిలో నిర్వహణ ఉండాలని, లోపాలుంటే ఉపేక్షించేది లేదని అన్నారు. వసతిగృహాల్లో విద్యార్థులు చదువులో మెరుగ్గా రాణించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటులో తనవంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. వసతిగృహాలను తరచూ తాను సందర్శిస్తానని, ఎటువంటి ఫిర్యాదులూ లేకుండా వసతిగృహాల నిర్వహణ బాగుండాలని అన్నారు. కొన్ని వసతిగృహాల్లో డ్రెయినేజీలు, రన్నింగు వాటర్ అవసరం ఉందని ఈ సందర్భంగా సంక్షేమ శాఖాధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. వసతులు లేని కారణంగా సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులు చేరకపోవడం, చదువులో వెనకబడటం ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖాధికారి కె.శోభారాణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్పరాణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి జివిఆర్‌కెఎస్ఎస్.గణపతిరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

సమస్య పరిష్కరించకపోతే నిరవధిక దీక్ష

సిపిఎఫ్ కార్మికులు హెచ్చరిక

ప్రజాశక్తి - గణపవరం

సిపిఎఫ్ ఫ్యాక్టరీ తెరిపించి తమకు ఉద్యోగ భద్రత కల్పించకపోతే నిరవధిక నిరాహార దీక్ష చేస్తామని సిపిఎఫ్ ఫ్యాక్టరీ ఉద్యోగ, కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ సరిపల్లిలో ఫ్యాక్టరీ వద్ద కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన ఆందోళన 28వ రోజు గురువారం కొనసాగింది. స్థానిక ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సమస్య పరిష్కరించకపోతే సిఐటియు నాయకత్వంలో పోరు ఉధృతం చేస్తామన్నారు. జిల్లా అధికారులు సక్రమంగా స్పందించకపోతే నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీకి చెందిన ఉద్యోగ, కార్మికులు పాల్గొన్నారు.




నిరసన తెలుపుతున్న కార్మికులు, ఉద్యోగులు

ఖత్తర్‌లో గుమ్మలూరువాసి దుర్మరణం

ప్రజాశక్తి - పోడూరు

ఖత్తర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో గుమ్మలూరు గ్రామానికి చెందిన వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఈ ప్రమాదంలో మృతుని కుమారుడు కూడా గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుని బంధువులు తెలిపిన కథనం ప్రకారం గుమ్మలూరు గ్రామానికి చెందిన షేక్ భాషా (46)ఉపాధి నిమిత్తం మూడేళ్ల కిందట ఖత్తర్ వెళ్లి అక్కడ టైల్స్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఏడాది కిందటే స్వదేశానికి వచ్చిన భాషా తిరిగి వెళ్లేటప్పుడు తన కుమారుడు వలీని కూడా ఉపాధి నిమిత్తం అక్కడికి తీసుకెళ్లాడు. భాషా టైల్స్ కంపెనీలో పని చేస్తుండగా కుమారుడు వలీ డ్రైవింగ్ పని చేస్తున్నాడు. అయితే బుధవారం సాయంత్రం వీరుండే రూమ్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రమాదంలో భాషా సజీవ దహనమవ్వగా కుమారుడు వలీ తీవ్రగాయాల పాలయ్యాడు. ప్రమాదంపై బుధవారం రాత్రి ఇక్కడి కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చింది. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది. భాషా మృతితో కుటుంబం శోకసముద్రంలో మునిగింది. భాషా కుటుంబం గుమ్మలూరులో కోమటి చెరువు ప్రాంతంలో నివశిస్తుంది. భాషాకు భార్య మీరా బేబీ, కుమారుడు వలీ(20), కుమార్తె తనూజ బేగం ఉన్నారు.



మృతుడు షేక్ భాషా (ఫైల్‌ఫొటో)



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, జెసి

అల్లూరి సేవలు స్ఫూర్తిదాయకం


ప్రజాశక్తి - భీమవరం టౌన్

విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలన చేసి కలెక్టర్ సి.నాగరాణి, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్‌ఆదిత్య ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు కుటుంబంలో జన్మించి, మన పశ్చిమగోదావరి జిల్లావాసి కావడం మనందరికీ గర్వకారణమన్నారు. 18 సంవత్సరాల వయస్సులో సన్యాసం స్వీకరించి, భారతదేశంలో అణగారిన గిరిజన ప్రజల ఆకర్షణీయ నాయకుడిగా ఎదిగి వారి సంక్షేమానికి ఎంతో పాటుపడ్డారన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి అని అన్నారు. అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా తన దళాలను పూర్వపు మద్రాసు ప్రెసిడెన్సీలోని తూర్పుకనుమల ప్రాంతం నుండి బహిష్కరించే లక్ష్యంతో నడిపించారన్నారు. దేశం కోసం పోరాడి కేవలం 27 సంవత్సరాల వయస్సులోనే ప్రాణాలర్పించిన అల్లూరి అని నాగరాణి తెలిపారు. జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి తెల్లదొరల దోపిడీ ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచిపోరాడిన గొప్ప యోధుడు అల్లూరి అని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ జె.ఉదయభాస్కరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి జి.గణపతిరావు, జిల్లా అగ్నిమాపక దళాధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి కె.శోభారాణి, అదనపు డిఎంహెచ్ఒ డాక్టర్ బి.భానునాయక్, హౌసింగ్ ఇఇ బి.వెంకటరమణ, సూపరింటెండెంట్ సిహెచ్.జాన్సీ, ఎబిసిడబ్ల్యూఒ కలిదిండి వెంకటేశ్వరరావు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను ప్రచారం చేయాలి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జనాభా స్థిరీకరణకు తాత్కాలిక కుటుంబం నియంత్రణ పద్ధతులను విస్తృతంగా ప్రచారం చేయాలని డిఆర్ఒ జె.ఉదయ భాస్కరరావు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ వద్ద డిఆర్ఒ జె.ఉదయభాస్కర్ రావు అధ్యక్షతన స్టీరింగ్ కమిటీ సభ్యులతో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పరిష్కరించుకొని చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ తల్లి, బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం ఉండాలన్నారు. ఇందుకు అర్హులైన దంపతులను గుర్తించి వారు కుటుంబ నియంత్రణ పద్ధతులు అవలంబించేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లా ఆస్పత్రి, ఏరియా ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రత్యేక బాక్స్‌లు ఏర్పాటు చేసి వాటిలో నోటి ద్వారా తీసుకునే మాత్రలు, ఎమర్జెన్సీ పిల్స్ ఉంచడం జరుగుతుందని, అవసరమైన వారు వాటిని వినియోగించుకోవచ్చన్నారు. ఆంత్రా ఇంజక్షన్లపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఒకసారి ఈ ఇంజక్షన్ చేయించుకుంటే మూడు నెలల కాలం పనిచేస్తుందన్నారు. వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే ఈ ఇంజక్షన్‌ను వేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ డి.మహేశ్వరరావు, డిసిహెచ్ఎస్ సూర్యనారాయణ, ఐసిడిఎస్ పీడీ బి.సుజాత రాణి, విద్యాశాఖ ఎడి సత్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఆర్ఒ


విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం

విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి - కాళ్ల

విద్యార్థులకు అవసరమైన భోజనం ప్లేట్లు పంపిణీ చేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు ఆర్.రవికుమార్ అన్నారు. మోడీ గ్రామంలో ఎం.శివరామరాజు, డి.ధర్మరాజు, డి.రామారావు, బి.శ్రీనివాస్, దాతల సహకారంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వంద భోజనం ప్లేట్లు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.సాయివర్మ, సిహెచ్.మోహన్‌బాబు, జి.రామకృష్ణంరాజు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

కాశిపాడులో కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - గణపవరం

ప్రజల రోగాలకు కారణమైన గుట్కా, పాన్ పరాక్, మద్యపానం, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలని డాక్టర్ సుధీర్‌వర్మ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా కాశిపాడులో గురువారం క్షత్రియ సేవా సమితి, జిల్లా పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానికులకు కేన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పిఎంపి అసోసియేషన్ మండల అధ్యక్షులు సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. డాక్టర్ సుధీర్‌వర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరమూ కేన్సర్ సంబంధిత వ్యాధులపై వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. మగవారిలో వచ్చే ఊపిరితిత్తులు, గొంతు కేన్సర్ అలాగే ఆడవారిలో వచ్చే బ్రెస్ట్ కేన్సర్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి పరమేశ్వరరావు, గ్రామ సర్పంచి నాగేశ్వరరావు, ఎంపిటిసి జంపన పద్మావతి, పిఎంపి అసోసియేషన్ మండల కార్యదర్శి బి.శివ శ్రీనివాసరావు, జి.శీను, ఎం.శ్రీనివాసు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి పింగళి వెంకయ్య

ప్రజాశక్తి - మొగల్తూరు

స్వతంత్ర సమరయోధుడు భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య మహోన్నత వ్యక్తి అని టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. ముత్యాలపల్లిలో ఆరోగ్య వర్ధిని ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పింగళి వెంకయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాగిడి రాంబాబు, దొంగ రాంప్రసాద్, శ్రీను, బంధన విజయకుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద వర్ధంతి

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణంలోని జివిఎస్‌వి ఆర్‌ఎం మున్సిపల్ పాఠశాలలో స్వామి వివేకానంద వర్ధంతిని పాఠశాల హెచ్‌ఎం రాయపూడి భవానీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశాన్ని ప్రేమించడం ఎలాగో, ఉద్ధరించడం ఎలాగో నేర్పిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. వివేకానంద యువతను జాగృతం చేశారని చెప్పారు. ఆత్మవిశ్వాసం లేకపోవడం క్షమించరాని నేరమన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్వచ్ఛమైన తాగునీరందించాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - నరసాపురం

ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ అన్నారు. రుస్తుంబాదలో కుళాయి చెరువును నాయకర్ పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామానికీ, ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్నారు. మంగలగుంటపాలెంలో గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల లేఅవుట్లను నాయకర్ పరిశీలించారు. ఆ కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రంగా

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలో జనసేన కార్యాలయంలో గురువారం వంగవీటి రంగా 77వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రంగా అన్నారు.

పాలకొల్లు : వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా స్థానిక మారుతీ సెంటర్‌లో రంగా కాంస్య విగ్రహానికి వివిధ పార్టీల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమ నిర్వాహకులు మండెల రజనీ, వంగా నరసింహారావు, యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ ఒక జిల్లాకు రంగా పేరు, అమరావతి ఏరియాలో రంగా స్మారక స్తూపం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సిలు అంగర రామ్మోహన్, మేకా శేషుబాబు, నాయకులు గుణ్ణం నాగబాబు, బోనంచిన బాబు నడపన గోవిందరాజులు నాయుడు, తదితర నేతలు నివాళులర్పించారు. వల్లభు నారాయణమూర్తి, అడబాల వెంకటరమణ, కర్నేని గౌరినాయుడు, పెచ్చెట్టి బాబు, బోనం నాని పాల్గొన్నారు.

పెనుమంట్ర : వంగవీటి మోహన రంగా ఒక వ్యక్తి కాదని మహాశక్తి అని వివిధ పార్టీల నాయకులు అన్నారు. వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా పెనుమంట్రలోని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో యర్రా రాధేగోపాల్, రాగు రాము, సాయి కిషోర్, వాసు పాల్గొన్నారు.

తణుకు : పేదలు పిలిస్తే పలికే వ్యక్తిగా రంగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారని శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం వంగవీటి మోహనరంగా 77వ జయంతి సందర్భంగా స్థానిక వెంకటేశ్వర థియేటర్ వద్ద, కొమ్మాయిచెరువు గట్టు వద్ద ఉన్నటువంటి రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తణుకు విమ్యాక్స్ వద్ద ఉన్నటువంటి మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి, తణుకు బాయ్స్ హైస్కూల్ ఆవరణలో ఉన్నటువంటి స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి రాధాకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ అభినందనీయం

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు

ప్రజాశక్తి - యలమంచిలి

17 సంవత్సరాలుగా నిరాటంకంగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తన స్వస్థలం నార్నిమెరక పంచాయతీ గమల్లపెంట ప్రాంతంలో చదువుతున్న పదో తరగతిలోపు విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి అభినందనీయుడని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు అన్నారు. గురువారం గమల్లపెంట ప్రాంతంలో సుమారు 70 మంది విద్యార్థులకు సుమారు రూ.పది వేలు విలువైన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, షార్ప్‌నెర్లు, ఎరేజర్లు టేబుల్‌బుక్, డ్రాయింగ్ బుక్స్, జామెట్రీ బాక్స్, పలక బలపం తదితర విద్యాసామగ్రిని ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో గోపీమూర్తి అందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు మాట్లాడుతూ మూలాలను మరచిపోకుండా సమాజానికి ఏదోక రూపంలో సేవ చేయడంలో గోపీమూర్తి వంటి వారు అరుదుగా ఉంటారన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.క్రాంతికుమార్ మాట్లాడుతూ గోపీమూర్తి అభినందనీయులన్నారు. ఈ సందర్భంగా గోపీమూర్తి మాట్లాడుతూ సమాజాభివృద్ధికి తనవంతు ప్రయత్నంగా గత 17 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నార్నిమెరక యువ నాయకులు వలవల విష్ణు బాలాజీ, యుటిఎఫ్ మండల అధ్యక్షులు జి.శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి పి.రామమూర్తినాయుడు, దొడ్డిపట్ల హైస్కూల్ హెచ్‌ఎం రామేశ్వరపు సత్యనారాయణ, కోశాధికారి వి.సందీప్‌కుమార్, నేతలు డి.చంద్రశేఖర్, ఎం.బాపిరాజు, ఎం.శాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

అల్లూరి జీవితం స్ఫూర్తిదాయకం

జిల్లాలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మన్యం ప్రజల కష్టాలను చూసి చలించిపోయిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక బస్టాండ్ వద్ద అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా సీతారామరాజు విగ్రహానికి ఎంఎల్‌ఎ శ్రీనివాస్, టిడిపి నేత బాబ్జీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వ్యక్తి అల్లూరి అని కొనియాడారు. వలవల బాబ్జీ మాట్లాడుతూ భారతదేశ చరిత్ర పుటల్లో అల్లూరి సీతారామరాజు పేరు నిలిచిపోతుందన్నారు. బిజెపి నేత ఈతకోట తాతాజీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.మురళీకృష్ణ, క్షత్రియ సేవా సమితి ప్రతినిధి సిహెచ్ ఎఆర్‌కె.వర్మ, పేరిచర్ల మురళీ పాల్గొన్నారు. వైఎస్‌ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి టి.జానకీరామ్ మాట్లాడారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, పరిశోధనా సంచాలకులు ఎల్.నారంనాయుడు పాల్గొన్నారు.

గణపవరం : మండలంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా క్షత్రియ సేవా సమితి కన్వీనర్ వేగిరాజు విజయరామరాజు మాట్లాడారు. అనంతరం అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో సిల్వర్ స్టార్‌రాజు, ఉపాధ్యాయులు టివిఎస్ రంగనాయకులు, శ్రీనివాసు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జీవితం నేటి యువతకు ఆదర్శమని టిడిపి గణపవరం అధ్యక్షులు కూసంపూడి సురేంద్రకుమార్ అన్నారు. ముందుగా సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మోర అలంకారం, జనసేన నాయకులు తోట శ్రీను, కూసంపూడి జగపతిరాజు పాల్గొన్నారు.

మొగల్తూరు : బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహోన్నత శక్తి అల్లూరి సీతారామరాజు అని టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. ముత్యాలపల్లిలో టిడిపి నాయకులు నాగిడి రాంబాబు ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో భూపతిరాజు విశ్వనాథరాజు, పెద్దసింగ్ నాగేశ్వరరావు, కె.సాయిబాబా, మూలస్వామి పాల్గొన్నారు.

ఉండి : స్వాతంత్ర పోరాటంలో అల్లూరి సీతారామరాజు అకుంఠిత పటిమ ఎనలేనిదని లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సత్తి బ్రహ్మారెడ్డి, ముదునూరి శివరామరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతిని స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ రచయిత కూనపరాజు కుమార్ మాట్లాడుతూ నేటి యువతరం అల్లూరి త్యాగనిరతి గురించి తెలుసుకోవాలన్నారు. లయన్ గాదిరాజు రంగరాజు, లయన్ రుద్రరాజు నరసరాజు, లయన్ కన్నెగంటి రూత్ కళ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అల్లూరి జ్ఞాపకార్థం నాణెం విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి లయన్ పాలతీర్థపు నరసింహారావు, లయన్ కలిదిండి సీతారామరాజు, లయన్ గాదిరాజు వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

పాలకొల్లు : అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ప్రజా సంఘాలు, సిపిఎం కార్యాలయం వద్ద గురువారం ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీతారామరాజు ఆశయాలకు అనుగుణంగా యువత పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కార్యదర్శి జవ్వాది శ్రీనివాసరావు, బాతిరెడ్డి జార్జి, చల్లా సోమేశ్వరరావు, వై.అజయ్‌కుమార్, యడ్ల మోహన్‌రావు పాల్గొన్నారు.


నరసాపురంలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైనం

నరసాపురం : వైఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి అన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ గంధం శ్రీరామకృష్ణ, హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ చినమిల్లి శ్రీనివాస్, సాయిబాబా, అప్పన ఫణి, మల్లేశ్వర రావు, రామకృష్ణ పాల్గొన్నారు.


పెంటపాడు : అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి సభ బ్రహ్మానంద రెడ్డి మార్కెట్ ఉల్లిపాయ మార్కెట్లో సిరపు రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి మాట్లాడారు. పాలకోడేరు మండలం మోగల్లు గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన సీతారామరాజు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు పోడు వ్యవసాయం చేసేవారని, ఆ వ్యవసాయంలో ఉత్పత్తులను వారి అవసరాలకు ఉపయోగించుకొని మిగిలిన వాటిలో కుంకుళ్లు, చీపుర్లు, చింతపండు, తేనె తదితర వస్తువులు మార్కెట్లో అమ్ముకునే వారని, దానికి వ్యతిరేకంగా బ్రిటీష్ ప్రభుత్వం ఆంక్షలు విధించిందని తెలిపారు. ఈ విధానానికి వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు గిరిజనులను చైతన్య పర్చి బ్రిటీష్ గవర్నమెంట్‌పై దాడి చేసేందుకు ఉసిగొల్పారని తెలిపారు. సీతారామరాజు యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో చల్లా చంద్రరావు, అల్లు సుబ్బారావు, గొర్రెల శీను, భాను, వెంకన్న, గణేష్, గోపి, నరేంద్ర పాల్గొన్నారు.

ఆచంట : స్వేచ్ఛ ఆర్థిక అసమానతలు లేని సమ సమాజం కోసం పోరాడి ప్రాణాలర్పించిన విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు అని డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌వి‌ఎన్.శర్మ అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ సీతారామరాజు ఆశయ సాధన కోసం యువతీ యువకులు కృషి చేయాలన్నారు. అనంతరం భీమవరంలో జరిగే శతవర్ధంతి సభకు ఆచంట నుంచి మోటార్ సైకిల్ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సిర్రా నరసింహమూర్తి, పి.మోహన్‌రావు, కొండేటి రాఘవులు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పెనుమంట్ర : మన్యంలో అల్లూరి సీతారామరాజు అత్యంత సాహసంతో చేసిన పోరాటం స్వతంత్ర భారతానికి ఊపిరి వంటిదని సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా పెనుమంట్ర, నత్తా రామేశ్వరం గ్రామాల్లో అల్లూరి విగ్రహాల వద్ద జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం వారంతా ర్యాలీగా భీమవరంలో జరుగుతున్న అల్లూరి శతజయంతి కార్యక్రమానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా అధ్యక్షులు ఆకుల హరేరామ్, సిపిఎం నాయకులు కె.సుబ్బరాజు, సూర్నీడి వెంకటేశ్వరరావు, గాదిరాజు వెంకట్రాజు, ఎన్.ప్రతాప్, సిఐటియు నాయకులు కోడి శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

తణుకు : అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ప్రజలు, యువత ఉద్యమించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. స్థానిక అమరవీరుల భవనం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. పోరాటాల ద్వారా మాత్రమే ప్రజలు కోరుతున్న అసమానతలు లేని సమాజం వస్తుందన్నారు. కార్యక్రమంలో గార రంగారావు, గుబ్బల గోపి, ఎన్.ఆదినారాయణబాబు, అంబటి బ్రహ్మాజీ, గోవిందరాజు, నానాజీ, కడలి వీర్రాజు పాల్గొన్నారు.

నరసాపురం : యర్రంశెట్టిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తిని విద్యార్థులు కలిగి ఉండాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ ఉపాధ్యక్షులు జి.సూరజ్, బి.ఆదిత్య, చిరంజీవి, కృష్ణ, పి.ధనుంజయ్, జి.ధీరజ్, ఎన్.కౌశిక్, బి.సుధీర్, సన పాల్గొన్నారు.


గణపవరంలో..

భీమవరం టౌన్ : స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గోపీమూర్తి మాట్లాడుతూ బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు ఆశయాలను అందరూ ఆచరించి సమాజంలో అసమానతలు తొలగిపోవడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిఎస్.విజయరామరాజు, జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, కార్యదర్శులు జి.రామకృష్ణంరాజు, డి.ఏసుబాబు, కె.రామకృష్ణప్రసాద్, కాళ్ల మండల నాయకులు బిఆర్‌ఎంకె.స్వామి, శంకర్రావు, మణి, రవిచంద్ర కుమార్, రామ్మూర్తి రాజు, విష్ణు, కిషోర్, అప్పలాచార్యులు, రవికుమార్ రాజు, పి.ఆరోగ్యం, తదితరులు పాల్గొన్నారు.


పాలకోడేరు: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజును స్ఫూర్తిగా తీసుకుని గ్రామాభివృద్ధికి యువత పాటుపడాలని ఉండి ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు పిలుపునిచ్చారు. అల్లూరి పురిటిగడ్డ మోగల్లులో స్థానికుల ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని వేడుకగా జరిపారు. ముఖ్యఅతిథులుగా కనుమూరు, మంతెన హాజరై సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక స్మారకవనంలో అల్లూరి పోరాటాలను పలువురు గుర్తుచేశారు. మోగల్లులో సమస్యల శాశ్వత పరిష్కారానికి రూ.60 లక్షలతో ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. అనంతరం పాలకోడేరులో అల్లూరి విగ్రహానికి పూలమాలలు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన నేత జుత్తిగ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ: అల్లూరి సీతారామరాజు అడుగుజాడల్లో అంతా నడవాలని పెనుగొండ గ్రామ సర్పంచి నక్క శ్యామల సోనీ అన్నారు. గురువారం పంచాయతీ ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో నానాజీ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

నిశాంత్‌వర్మకు అల్లూరి సీతారామరాజు ఎక్స్‌లెన్సీ అవార్డు

ప్రజాశక్తి - పాలకోడేరు

మోగల్లులోని అల్లూరి సీతారామరాజు స్మారక ప్రాంతం వద్ద గ్రీనరీ ఏర్పాటుచేసి అభివృద్ధి పనులు చేసిన భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత వర్మకు అల్లూరి సీతారామరాజు ఎక్స్‌లెన్సీ అవార్డును ఉండి ఎంఎల్‌ఎ కనుమూరు రఘు రామకృష్ణంరాజు, మాజీ ఎంఎల్‌ఎ మంతెన రామరాజు చేతుల మీదగా అందించారు. అల్లూరి సీతారామరాజు 127 వ జయంతిని పురస్కరించుకొని ఎస్ఆర్ కె ఆర్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ నిషాంత్ వర్మ, డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు ప్రిన్సిపల్ కెవి.మురళీకృష్ణంరాజు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ దిలీప్ చక్రవర్తి ఆధ్వర్యంలో కళాశాల స్టాఫ్ సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘు రామ కృష్ణంరాజు మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఇప్పటికే పలు ప్రాంతాల్లో పలువురు ముందుకు రావడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిషాంత్ వర్మ మాట్లాడుతూ తమ వంతుగా అల్లూరి స్మారక ప్రాంతమే కాకుండా మోగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ సిహెచ్ దిలీప్ చక్రవర్తి, సిబ్బంది పాల్గొన్నారు.


నిశాంత్‌వర్మకు అవార్డు అందజేస్తున్న ఎంఎల్‌ఎ రఘురామకృష్ణంరాజు

12 నుంచి జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి - తణుకు

ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల యుజి, పీజీ (అటానమస్), తణుకులో శ్రీ చిట్టూరి సుబ్బారావు సత్యఉషారాణి ఇండోర్ స్టేడియం వద్ద ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకూ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్‌కెఎస్‌డి కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షురాలు చిట్టూరి సత్యఉషారాణి, అసోసియేషన్ సెక్రటరీ మెంటే వంశీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కంటిపూడి రాంబాబు మాట్లాడుతూ ఈ పోటీలు అండర్ 11, 13, 15, 17, 19 సంవత్సరాల బాల బాలికలకు, పురుషులు, మహిళలకు, వెటరన్స్ 35+, 40+, 45+, 50+, 55+, 60+, 65+, 70+ సంవత్సరాల కేటగిరిల్లో సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలైన వారు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారని సెక్రటరీ మెంటే వంశీకృష్ణ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ ఎంట్రీలను 10వ తేదీలోపు పంపాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఎస్.సతీష్ 9959796929, యు.సుదర్శన్ 9701404675 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

లోకేష్‌ను కలిసిన నిరుద్యోగ జెఎసి కన్వీనర్ రమేష్

ప్రజాశక్తి - మొగల్తూరు

మంత్రి నారా లోకేష్‌ను రాష్ట్ర లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ జెఎసి జెఎల్, పిజిటి నిరుద్యోగ జెఎసి రాష్ట్ర కన్వీనర్ మేకా రమేష్ గురువారం కలిశారు. రాబోయే డిఎస్‌సిలో లైబ్రేరియన్ పోస్టులు చేర్చాలని, జూనియర్ లెక్చరర్ పోస్టుల సంఖ్య పెంచి కొత్త నోటిఫికేషన్ రిలీజ్ చేయాలన్నారు. యూనివర్సిటీల్లో లైబ్రేరియన్, డిప్యూటీ లైబ్రేరియన్, అసిస్టెంట్ లైబ్రరీ పోస్టులను జూనియర్ కాలేజీలోని పోస్టులను భర్తీ చేయాలని లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి ఆయన ప్రాథమిక విద్యాశాఖలో మార్పులు తీసుకొస్తున్నామన్నారు. పబ్లిక్ లైబ్రరీలు బలోపేతం చేసే వీడియోలకు తీసుకొస్తామని తెలిపారు

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎంఎల్‌ఎ బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ నాగరాణిని కోరారు. భీమవరం కలెక్టరేట్లో గురువారం ఆయన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సుదీర్ఘంగా కలెక్టర్‌తో నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలోని రోడ్లు ఏళ్ల తరబడి గుంతలుగా మారాయన్నారు. పట్టణంలో పారిశుధ్యం, తాగునీటి, భూగర్భ డ్రెయినేజీ తదితర సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతివ్వాలన్నారు. మండలంలో ప్రవహిస్తున్న ఎర్రకాలువ పైనున్న నందమూరి అక్విడెక్ట్ వద్ద ఇసుక మేటలు తొలగించేందుకు ఆదేశాలివ్వాలని కోరారు. ముందుగా కలెక్టర్ నియోజవర్గంలో సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, దానికి తన పూర్తి సహకారం ఉంటుందని ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎతోపాటు తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ ఉన్నారు.

గ్యాస్ లిక్విడ్ క్రొమోటోగ్రఫీ యంత్రం సరఫరాకు టెండర్లు

భీమవరంటౌన్: తాడేపల్లిగూడెంలోని పురుగు మందుల పరీక్ష లేబొరేటరీకి కావాల్సిన గ్యాస్ లిక్విడ్ క్రొమోటోగ్రఫీ మెషిన్ సరఫరా చేసేందుకు స్వల్ప కాలిక టెండర్లకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ లిక్విడ్ క్రొమోటోగ్రఫీ మెషిన్, దాని సాఫ్ట్‌వేర్‌తో కూడిన కంప్యూటర్ సరఫరా చేసేందుకు ఆసక్తి గల ఉత్పత్తిదారులు, అధీకృత డీలర్ల షార్ట్ టెండర్ల ద్వారా మెషీన్ సరఫరా కోసం టెండర్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల బిడ్డర్లు ఇఎండి మొత్తం రూ.2 లక్షలు ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం 12 గంటల్లోపు డిమాండ్ డ్రాఫ్ట్ లేదా బ్యాంకర్స్ చెక్‌ను సమర్పించాల్సి ఉందని తెలిపారు. అదే రోజు సాయంత్రం 3 గంటలకు టెండర్లు తెరవబడతాయని, టెండరు డాక్యుమెంట్లను భీమవరం కలెక్టరేట్ కాంపౌండ్‌లోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద సమర్పించాల్సి ఉందన్నాని పేర్కొన్నారు. టెండర్ పొందిన నెల రోజుల్లోపు మెషిన్ సరఫరా చేయాల్సి ఉందని తెలిపారు. టెండర్ షెడ్యూలు, సాంకేతిక అవసరాలు, ఇతర సమాచారం కోసం తాడేపల్లిగూడెం పురుగు మందుల పరీక్ష లేబొరేటరి సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం నుంచి ఈనెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల మధ్య పొందొచ్చని తెలిపారు. సందేహాలుంటే 8331056658 నంబరును సంప్రదించాలని తెలిపారు.

వాండ్రంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఉండి

రక్తదానం చేయడం వల్ల ప్రాణదాతలు అవుతారని టిడిపి ఉమండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు అన్నారు. టిడిపి కూటమి అధికారం చేపట్టడంతో గురువారం వాండ్రం గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ రక్తదానం చేస్తే ఆరోగ్యవంతులు అవుతారన్నారు. ఆరోగ్యవంతులైన పురుషులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చని తెలిపారు. స్త్రీలు నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చని సూచించారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన వాండ్రం గ్రామ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దాసరి వెంకటకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

మొగల్తూరులో అన్నదానం

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరులోని కోట రోడ్డులోని శ్రీ దత్తసాయి మందిరంలో గురువారం భారీ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. బాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఉప్పలపాటి బాలనాగమ్మ దేవి, సుధాకర్ రాజు, సంఘమిత్ర దేవి, సాయి ఇషితా దేవి, సాయి ఇషాన్ వర్మ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నసమాధన కార్యక్రమంలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ సేవల పరిశీలన

ప్రజాశక్తి - భీమవరంటౌన్

ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలందుకున్న రోగులను, హాస్పిటల్స్‌ను జిల్లా డిఎంహెచ్ఒ డి.మహేశ్వరరావు గురువారం పరిశీలించారు. భీమవరంలోని శ్రీలక్ష్మి హాస్పిటల్, అవినాష్ ఆర్థో, రాజర్షి హాస్పిటళ్లలో అందుతున్న ఆరోగ్యశ్రీ సేవలను డిసిహెచ్‌ఎస్ సూర్యనారాయణ, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తితో కలిసి పరిశీలించారు.

డయేరియాపై అవగాహన

ప్రజాశక్తి - నరసాపురం

డయేరియా, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నరసాపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్‌డిఓ అచ్యుత అంబరీష్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఛైర్మన్ బర్రె వెంకట రమణ పాల్గొన్నారు.

KANAKADURGA FINAN CE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : -1st ఫ్లోర్, జెడ్‌ల్యాబ్స్ ఎదురు, ఆర్‌ఆర్‌పేట, ఏలూరు.
- ఏలూరురోడ్డు, లక్ష్మిథియేటర్ ఎదురు, జంగారెడ్డి గూడెం.
-1st ఫ్లోర్, సుబ్బారావుపేట,కమల హాస్పిటల్స్ ఎదురు, తాడేపల్లిగూడెం
-1st ఫ్లోర్, వెంకన్నప్లాజా, కప్పల వెంకన్న సెంటర్, వేల్పూరు రోడ్డు, తణుకు.
-1st ఫ్లోర్, కన్నపురం రోడ్డు, వాసవి కన్యకా పరమేశ్వరి గుడి పక్కన, కొయ్యలగూడెం.
-1st ఫ్లోర్, బస్టాండ్ ఎదురు, దేవరపల్లి
- గ్రౌండ్‌ఫ్లోర్,అక్షరానంద స్కూల్ ఎదురు, ధర్మాజీగూడెం-534462, ఏలూరు జిల్లా.
- 16-225, ఫస్ట్‌ఫ్లోర్, పాతబస్టాండ్ దగ్గర, జివిమాల్ సూపర్ మార్కెట్, మెయిన్‌రోడ్డు, చింతలపూడి. ఫోన్ :9492934845, -DRNO :10-11-5/2 , 1 st Floor, Ganesh Chowk Center , Near Ravindra bharathi school, NIDADHAVOLU
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-07-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 2063.76 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, , Opp.Zed Labs, R.R.Peta, Eluru- 534 002. నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road,
Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager,
p.hemanth kumar-80746-56196

నోటీసు
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్)లో
ఇ.పి. నెం. 67/2023 ఇన్
ఒ.ఎస్. నెం. 109/2014
(SCJC, రామచంద్రపురం)
బిట్వీన్:
సత్తి చిన్నారెడ్డి -డి. హెచ్. ఆర్
మరియు
యజ్జల సావిత్రి -జె.డి.ఆర్.
జె.డి.ఆర్: యజ్జల సావిత్రి, W/o. వెంకటేశ్వర్లు, వయస్సు 42, హిందూ, స్త్రీ, గృహిణి, ఇంటి నెం. 14-17-25, సాంఘిక సంక్షేమ హాస్టల్ వీధి, 24వ వార్డు, యాగర్లపల్లి, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా, TPG PJCJC.
పై నెంబరు ఇ.పి. నందు జె.డి.ఆర్. అయిన మీ యొక్క షెడ్యూలు ఆస్తిని వేలం వేయుట ద్వారా డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన పై ఇ.పి. ది. 22-07-2024వ తేదీన మీ హాజరు కొరకు వాయిదా అయివున్నది. సదరు ది. 22-07-2024వ తేదీన ఉదయం 10.30 ని॥ల లగాయితు శ్రీ పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరయి సదరు పై ఇ.పి. నందు మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలసినది. లేనిచో సదరు పై ఇ.పి. మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
కొవ్వూరి అప్పిరెడ్డి, న్యాయవాది
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం-534102
తేది:02-7-2024 సెల్: 9440128616

IN THE COURT OF THE Ist ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION)
O.S.17/2024
Between:
వాది : సత్తి సనత్ కుమార్ రెడ్డి
ప్రతివాది : నెక్కంటి లీలా కళ్యాణి
వాది తరఫున చేయించిన ప్రకటన
ప్రతివాది :
నెక్కంటి లీలా కళ్యాణి, W/o.అప్పారావు, స్త్రీ, 43 సం॥లు, డోరునెం.2-66/1, పండిత విల్లూరు, పోడూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
పై నెంబరు దావా గ్రంథములో రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పైనెంబరు దావా గ్రంథము O.S.17/2024లో మరియు I.A.37/2024 నందు మీకు ఎన్నిసార్లు సమన్లు మరియు నోటీసులు పంపించిననూ మీకు అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.11-7-2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేయవలసినదిగాను, అట్లు కాని యెడల పైకోర్టు వారు మీపై పరోక్షమున తీర్మానించెదరని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
EVS Prasad
Advocate, Tanuku, W.G.Dt.
Cell: 9849518602